

# ఒక చెట్టు ఆత్మకథ

**వై. రామాంజనేయులు రెడ్డి**


నలభై ఏండ్ల నాటి సంగతది. నాకింకా బాగా గుర్తుంది. అది పొలం గట్టు. అంతా బండల మయం. ఆ బండల సందుల్లోంచి అప్పుడప్పుడే కళ్లు తెరిచి లోకం చూస్తున్నాను. ఎంతో భయమేసేది కొత్తల్లో. నా పక్కనే పెద్ద రేగు చెట్టు. తరువాత రోజుల్లో అదే నాకు కొండంత అండగా నిలిచింది.

రంగురంగుల ఈకలతో రకరకాల పక్షులు, ఉడుతలు, లేళ్లు, కుందేళ్లు, అరుపులు, కేరింతలు, తుళ్లింతలు, ఒకటే సందడి. ఎప్పుడూ ఓ పెండ్లి మండపాన్ని తలపింప చేస్తుంటుంది ఆ చెట్టు.

అక్కడ ప్రాణులతోటి ఆటపాటలే నాకు అమ్మలేని లోటును తీర్చేవి. బోదగడ్డి వెదజల్లే సువాసనల్ని పీలుస్తూ, చిరుగాలి సవ్వడుల సంగీతాన్ని వింటూ కాలం హాయిగా కరిగిపోయేది.

ఓరోజు దూరం నుంచి కూనిరాగం. ఆసక్తిగా వింటున్నా. అది మరీ దగ్గరై ఆగిపోయింది.

''నాయనా ఇక్కడ జూచ్చురా'' బిగ్గరగా అరుపు. ఆ అరుపు ఫైరాగం తాలూకు మనిషిదే. తలెత్తి చూశాను. ఓ అబ్బాయి నిలబడి వున్నాడు. చేతిలో గట్టి కర్ర. భయంతో కళ్లు మూసుకొని బండల చాటున దాక్కున్నా. క్షణాలు గడిచిపోతు న్నాయి. క్షణం క్షణం భయం భయం. ఆశ్చర్యం! మెత్తని చేతులు సుతిమెత్తని నా శరీరాన్ని సున్ని తంగా నిమురుతున్నాయి. మొదటి స్పర్శ అది. అదేదో తెలియని హాయి. అమ్మ చేతి స్పర్శ మాత్రమే అలా వుంటుందట. కళ్లు తెరిచి అటువైపు చూశా. ఆ అబ్బాయి ముఖంలోని అమాయకత్వం, సంతోషం నాలోని భయాన్ని పోగొట్టాయి.




కర్రతో నా చుట్టూ మట్టిని పెకిలించడం మొద లుపెట్టాడు. నా వ్రేళ్లకు దెబ్బ తగలకుండా మట్టిని తొలగించే అతని నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. ఈ విద్య ఎక్కడ నేర్చుకున్నాడబ్బా! అనుకున్నా. బడిలో అని తరువాత తెలిసిందిలెండి. మట్టితో సహా నన్ను పెకిలించి తన రెండు చేతుల్లోకి తీసుకు న్నాడు. పొత్తిళ్లలోని బిడ్డను తల్లి తన రెండు చేతు ల్లోకి తీసుకున్నంత జాగ్రత్తగా.. విడిపోతున్న మట్టిని ముద్దగా ఒత్తాడు సున్నితంగా.

బదిలీయై మరో కొత్త లోకంలోకి పోతున్నానన్న మాట. ఇక్కడి నేలను, నేస్తాలను వదిలిపోవాలంటే బాధగానే వుంది. అయినా తప్పేటట్లు లేదు. ఎందుకంటే నేను నిస్సహాయురాల్ని.

నేస్తాల వంక దిగులుగా చూశా. అవీ అంతే. ఎర్రగా మాగిన పండ్లను జలజలా రాల్చింది రేగు చెట్టు. అవి నా ఎడబాటును సహించలేకపోతూ రాల్చిన రక్తకన్నీటి బిందువులా! వీడ్కోలు సంద ర్భంగా ఇచ్చే కానుకలా! ఏమో! రెండూ కావ చ్చేమో! ఆ అబ్బాయితో కలిసి ఊరివైపు కదిలాను.

''ఒరేయ్! ఓలకొండారెడ్డి యాపచెట్టు తెచ్చి నాడు రేయ్'' అంటూ దగ్గరికొచ్చాడు రాజయ్య. ఓహో నా పేరు వేప. నా గురించి నాకు తెలియని ఎన్నో విషయాలు ఒక్కొక్కటే తెలుస్తూ వస్తు న్నాయి. ఆ రోజు నుండి.

కల్లంలో ఓ మూల గుంత తీశాడు ఓబుళకొండా రెడ్డి. ఎక్కడ నుంచో నల్లమట్టి తీసుకొచ్చి గుంతలో వేశాడు. అందులో నన్ను నాటాడు కష్టపడి. ఒంటికి అంటిన మట్టి చెమటతో తడిసి బురదగా మారింది. నా విషయం అతని స్నేహితులందరికీ తెలిసిపోయింది. ఓబుళకొండకు అన్నం తినే తీరిక కూడా లేకుండా పోయింది. ఎప్పుడూ ఎవరో ఒకరు రావడం, వారిని నా వద్దకు తీసుకొచ్చి చూపించడం, నాకు ఇంత మంది అభిమానులేమి టని ఆశ్చర్యం ఆనందం.

''పొద్దస్తమానం ఇదే పనా నీకు. మీ సారుతో చెపుతానుండు'' కేకలేస్తోంది కాంతమ్మ.

''చెప్పుకోపోమ్మా నాకేం భయం లేదు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఆయనే చెప్పాడు''

బడిలో పాఠాలతో పాటు ఇలాంటి మంచి విష యాలు కూడా చెపుతున్నారన్నమాట. చాలా మంచిది. ఓబుళకొండ మాటలు వింటూంటే నాకు ముచ్చటేసింది. ఎక్కువ సమయం నాతోనే గడిపే వాడు. బడిలో వున్నా కూడా మనసంతా నా దగ్గరే ఉంటుందట.

నా పక్కనే పెద్ద చింతచెట్టు. ఎంతో ఆప్యా యంగా పలుకరించింది. కొండంత అండగా నిలి చింది. తొలినాళ్లలో ఎండదెబ్బ తాళలేక పోయే దాన్ని. అది ఒక పూట నాకు నీడనిచ్చి కాపాడేది. ఎన్నో విషయాలు తెలిపేది. నేనీ రోజు ఇంతచక్కగా మీతో మాట్లాడుతున్నానంటే అది చాలా వరకూ దాని చలువే.

క్రమం తప్పకుండా నీరు పోసేవాడు. రక్షణగా కంచె వేసేవాడు. బాగా చివికిన పశువుల ఎరువును వేసేవాడు. అప్పుడప్పుడు రసాయనిక ఎరువులు కూడా వేసేవాడు. నాకది నచ్చేది కాదు. ఓసారి నాకు చీడపట్టింది. చీడను పోగొట్టే గుణం గల వేపకు చీడ పట్టడం ఏమిటబ్బా అని ఆశ్చర్యపోతు న్నారా? డాక్టరుకు కూడా రోగాలు వస్తుంటాయి కదండీ! నా విషయంలోనూ అంతే. తనకే జబ్బు చేసినంత బాధపడ్డాడు ఓబుళకొండ. పురుగుల మందు పిచికారీ చేశాడు. కాస్త ఎక్కువ మోతా దులో. దిమ్మ తిరిగిపోయింది ఆ ఘాటుకు. ఏం చేద్దాం. అతనికి నా మీద వున్న ప్రేమ మోతాదు మరీ. అతడు చేసే పనులు నాకు ఇష్టం లేకపో యినా భరించేదాన్ని. ప్రేమ అయిష్టాన్ని జయి స్తుంది.

కాల ప్రవాహంలో పడి రోజులు దొర్లిపోతు న్నాయి. నాకు వయసొచ్చింది. ఓబుళకొండకు కూడా. నాకు పూతొచ్చింది. ఓబుళకొండకు భార్యొ చ్చింది.

'ఏంటిది తనసోది అంతా చెప్పి విసిగిస్తోంది' అనుకుంటున్నారు కదూ. నాకు తెలుసు ఇంత కథ చెప్పడానికి బలమైన కారణమే వుంది.

నాలుగు రోజుల క్రితం ఓబుళకొండ నలుగురిని వెంటేసుకొని కల్లంలోకి వచ్చాడు. వారిలో ఒకతను నుదుట పెద్ద కుంకుమ బొట్టు, విభూతి రేఖలు, చంకలో పుస్తకంతో ప్రత్యేకంగా కనపడుతున్నాడు. పరిసరాలను బాగా పరిశీలించి ''ఇక్కడైతే బాగుంటుంది'' అన్నాడు. ''ఇంటికెదురుగా చింత చెట్టు వుండడం వాస్తుకు విరుద్ధం'' అన్నాడు. అందరూ తలూపారు. నా నెత్తిన పిడుగుపడ్డట్లు యింది. ఇంక చింత చెట్టు పరిస్థితి చెప్పనవసరం లేదనుకుంటా.

ఓబుళకొండ కూడా ఆ నలుగురిలో కలిసిపోయి గంగిరెద్దులా తలూపడం నాకు ఆశ్చర్యాన్ని బాధను కలిగించింది. చెట్లను అమితంగా ప్రేమించే వాడు ఇలా మారిపోవడం వింత గదా!

అందుకే ఇంత కథ చెప్పాల్సి వచ్చింది. ఐనా ఆ చింతేదో చింతకుండాలి కానీ దీనికెందుకబ్బా అని గొణుక్కుంటున్నారు కదూ! పక్కవాడి కష్టాలు పట్టించుకోకుండా హాయిగా బతికేయడానికి నేను మీలాగా మనిషిని కాదు గదా!

ఓబుళకొండకు నేను ఎంతో అదీ అంతే. నన్ను చూసుకున్నట్లుగానే దాన్ని చూసుకునేవాడు. నాకు అసూయ కూడా కలిగేది ఒక్కోసారి. చింతకాయల కోసం పిల్లలు రాళ్లు విసిరితే కసిరికొట్టేవాడు. కొమ్మలు విరుగుతాయని. పైకెక్కడం కోసం వీలుగా మొదలుకు ఎవరైనా గుంతలు చెక్కు తుంటే అడ్డుకునేవాడు. ఆ గుంతలను బురద మట్టితో మూసేవాడు. చింత చిగురు కూడా ఎక్కు వగా కోయనిచ్చేవాడుకాదు. చెట్టు ఎదుగుదల తగ్గి పోతుందని. అలాంటి మనిషి ఈ రోజు ఇలా ప్రవ ర్తించడం ఎంత విచిత్రం! వయసు పెరిగే కొద్దీ హృదయం బండబారిపోతుందేమో!

ఇలా ప్రవర్తించడానికి బలమైన కారణం తర్వాత తెలిసొచ్చింది. ఓబుళకొండ భార్యకు, అమ్మకు మధ్య సఖ్యత లేకుండా పోయింది. ఎప్పుడూ కీచులాడే అత్తాకోడళ్ల జాతివైరం సహ జమే కదా. వీరి మధ్య ఓబుళకొండ గానుగలో

పాసయి డిగ్రీలు తీసుకున్నాం.

"మనం చదువుకున్నంత మాత్రాన ఉద్యోగం దొరకదు. అలాగని ఇంకా చదువుకుంటూ పెద్ద ఉద్యోగాలు చెయ్యాలనే ఆశతో బ్రతకడం నాకిష్టం లేదు. కాని రఘు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చెయ్యాలని, అందుకు తగిన ఉద్యోగం తెచ్చుకోవాలని పంతం పట్టాడు.

రఘు యూనివర్సిటీలో చదువుకుంటున్నాడు. నేను ఉద్యోగం కోసం వెతుక్కుంటూ కాలం గడుపుతున్నాను. మా ఇద్దరి మధ్య ఉత్తరాల వల్ల మా జీవిత విధానం ఒకరికొకరికి తెలుస్తుండేది.

ఒకరోజు హఠాత్తుగా నాకు ఉద్యోగం వచ్చింది. వెంటనే చేరిపోయాను. ఒక సంవత్సరం తరువాత రఘు యూనివర్సిటీ చదువు పూర్తయింది. ఎంతో పట్టుదలతో పోస్టుగ్రాడ్యుయేట్ అయిన రఘురాం ఎన్ని కష్టాలుపడినా వాడు కోరుకున్న ఉద్యోగం దొరకలేదు. ఈడొచ్చిన ఆడపిల్ల త్వరగా పెళ్ళవ్వాలని కోరుకుంటుంది. చదువు పూర్తయిన తర్వాత మగపిల్లాడు అతిత్వరగా ఉద్యోగం రావాలని ఆరాటపడతాడు.

క్లిష్ట పరిస్థితి. ఇటువంటి పరిస్థితిలో ఎదురయ్యే అనుభవాలు ఎన్నెన్నో. సరిగ్గా ఇటువంటి పరిస్థితి రఘురాం అనుభవించాడు.

"ఒరేయ్ వంశీ ఆశలు పెంచుకోవడం, అవి తీరలేదని పడే బాధా మనసుని మనిషిని క్రుంగదీస్తుందని ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాను. ఈ విషయంలో నువ్వెంతో అదృష్టవంతుడివి" ఉత్తరాల్లో రఘురాం పరిస్థితి వ్యక్తం చేస్తుండేవాడు.

రఘురాం రాసిన ఉత్తరాలు చదువుతున్నప్పుడు ఎంతో బాధపడుతూనే "ఇప్పుడు నువ్వు ధైర్యంగా ఉండాలి. ఏదో ఒకరోజు నీ కష్టం ఫలిస్తుంది" అంటూ రాసిన ఉత్తరాల ద్వారా ఓదార్పు కలిగేది.

ఒకరోజు రఘురాం విశాఖపట్నం వచ్చాడు. హఠాత్తుగా మా ఆఫీసుకి నన్ను వెతుక్కుంటూ వచ్చాడు. "రేపు ఇక్కడ ఇంటర్వ్యూ ఉందిరా" అని చెప్పగానే ఎంతో ఆనందంగా నా రూమ్‌లోనే ఉండమన్నాను. ఎందువల్లనో వాడు నాతో ఉండటానికి ఒప్పుకోలేదు. ఎంతో బతిమాలాను. అయినా వాడు 'వద్దురా, మరోసారి వచ్చినప్పుడు ఉంటా'నన్నాడు.

ఇంటర్వ్యూ పూర్తయింది. రఘురాంకి ఉద్యోగం రాలేదు. అదేరోజు సాయంకాలం తిరుగు ప్రయాణమవుతూ నన్ను కలిసి జరిగిన విషయం చెప్పాడు. ఎంతో బాధపడుతూ చెప్పిన రఘురాంని చూసి నా మనసు విలవిల్లాడింది.

"ఒరేయ్ రఘు! నీతో కొంచెం మాట్లాడాలి. ప్రస్తుతం నీ ప్రయాణం వాయిదావెయ్యి" అని చెప్పగానే ఒక్కక్షణం ఆలోచించి సరేనన్నాడు.

ఆరోజు సాయంకాలం రఘురాంతో ఎన్నో విషయాలు మాట్లాడాను. చివరి మాటగా "కొన్నాళ్ళు నాతో ఉండిపోరా. ఇక్కడ ఉంటూ కూడా నువ్వు ఉద్యోగం కోసం ప్రయత్నించొచ్చుగా" అని చెప్పాను.

"ఒరేయ్ వంశీ! ఇందాకటినుంచి చూస్తున్నాను. నేను మాట్లాడుతున్నానే గానీ నువ్వు మరో ధ్యాసలో ఉన్నావు. ఏమిటా విషయం" అని నన్ను ఒక్కసారిగా కుదిపాడు. "అబ్బే. ఏం లేదురా. నీ గురించే. పద వెడదాం" మాట కలిపాను.

ఇద్దరం ఒక హోటల్లో కూర్చున్నాం. ఎవరూ లేనిచోటు చూసుకుని ఇద్దరం కూర్చున్నాం. రఘురాం నాకెదురుగా కూర్చుని నన్నే పరిశీలనగా చూస్తున్నాడు. అర్థం కావడంలేదు. "ఏమిటిరా. ఇంతవరకు నేను మాట్లాడలేదని నిష్ఠూరం చేశావు. మరిప్పుడు నువ్వు చేస్తున్నదేమిటి?" నిలదీస్తున్నట్టుగా అడిగాను.

మరికొన్ని క్షణాలు వాడు తదేకంగా నావైపే చూశాడు.

ఇంటర్వ్యూ పూర్తయింది. రఘురాంకి ఉద్యోగం రాలేదు. అదేరోజు సాయంకాలం తిరుగు ప్రయాణమవుతూ నన్ను కలిసి జరిగిన విషయం చెప్పాడు. ఎంతో బాధపడుతూ చెప్పిన రఘురాంని చూసి నా మనసు విలవిల్లాడింది.

"వంశీ, ఇటువంటి క్షణంకోసం ఎంతో తాపత్రయంతో ఎదురుచూశాను. ఈ నిరీక్షణలో ఎదురయిన అనుభవాలు అనుక్షణం నన్ను చిత్రవధ చేశాయి. అవమానాలు నన్ను వెక్కిరిస్తూనే ఉన్నాయి. అటువంటి సందర్భంలో అనుకోకుండా నీదగ్గరకొచ్చాను. నీ ఆశ్రయం నాకెంతో ధైర్యాన్నిచ్చింది. ఆత్మస్థైర్యంతోనే మళ్ళీ మామూలు మనిషినయ్యాను" అంటూ నా చేతులు పట్టుకుని కళ్ళకద్దుకున్నాడు. మొహమాటంతో ఉక్కిరిబిక్కిరయ్యాను.

అదేక్షణంలో వెచ్చటి కన్నీళ్ళు నా చేతుల మీద పడ్డాయి. మనసు ఉలిక్కిపడుతోంది.

ఈ మనసు ఎప్పుడూ ఇంతే. ఆనందమొచ్చినా, ఆవేదన కలిగినా మనిషిని కళ్ళనీళ్ళ పర్యంతం చేస్తుంది. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ రఘురాం ప్రస్తుత బేలతనం.

మనిషి స్వచ్ఛమైనవాడు. అంతేకాదు అమాయకుడు. అందువల్లనే నాకు వాడంటే ఇష్టం. మనసులో ఏదీ దాచుకోలేడు. హఠాత్తుగా నాలో ఒక జ్ఞాపకం.

కాలేజీలో చదువుకునే రోజుల్లో ఒకరోజు! పొద్దుటే ఏదో విషయంలో వాళ్ళ నాన్నగారు చెడామడా తిట్టారు. అంతే! అన్నం తినకుండా వచ్చేశాడు. ఈ సంగతి వాడు సాయంకాలానికి గాని చెప్పలేదు.

ఇద్దరం కలిసి హోటలుకెళ్ళాం. "ఏం తింటావురా" అని మెనూ చూస్తూ అడిగాను. "నాకేమీ వద్దురా" బింకంగా అన్నాడు. అది అర్థం చేసుకుని నేను "నాకు చాలా ఆకలిగా ఉంది. నువ్వు తినకపోతే నేనెలా తింటానురా?" అనగానే ఒక్కసారి నన్ను చూసి "సరే నీ ఇష్టం" అంటూ ఇద్దరికీ మసాలా దోసె తెప్పించుకున్నాం. ప్లేట్లలో మసాలా దోశె తెచ్చిన సర్వర్‌ని రెండు స్పూన్లు కూడా తెమ్మన్నాడు.

"చేత్తో తినొచ్చు కదరా" అన్న నా మాటకు "చేతులకు నూనె అంటుకుంటే చిరాకురా" అని స్పూన్లు తీసుకున్నాడు. ఒక చేతిలోని స్పూనుతో దోశెని నొక్కిపట్టుకుని రెండో స్పూనుతో ప్లేటుని గట్టిగా నొక్కాడు. అంతే దోశెతో సహా ప్లేటు కింద పడిపోయింది. మాట్లాడకుండా వాడినే చూస్తూ ఉండిపోయాను. వాడు తలొంచుకున్నాడు.

మరో ప్లేటు తెప్పిద్దామనుకుంటే ఇద్దరి దగ్గరా డబ్బుల్లేవు. క్షణం ఆలోచించాను. రఘురాం ఆకలికి తట్టుకోలేడు. పైగా పొద్దుటినుంచీ ఒట్టి కడుపుతో ఉన్నాడు. నాకూ ఆకలిగానే ఉంది. కానీ ఏమీ చెయ్యలేని పరిస్థితి. నా ప్లేటుని వాడికిచ్చి, నేను మంచినీళ్ళు తాగాను."

జరిగిన విషయాన్ని తలుచుకుంటుంటే నాకు నవ్వొచ్చింది. ఆపుకోలేక పైకి నవ్వేశాను.

ఎందుకురా నవ్వుతున్నావని రఘు అడిగితే, నాకు గుర్తొచ్చిన విషయం వివరించాను. ఒక్కక్షణం తను కూడా నాతోపాటే నవ్వాడు.

"వంశీ, ఆనాడు నా ఆకలిని తీర్చావు. ఈనాడు నాకు వుండటానికి చోటిచ్చావు. నీ ఆదరణ..." మళ్ళీ వాడి కళ్ళల్లో నీళ్ళు.

"ఇది అన్యాయంరా అబ్బాయ్. పార్టీకి రమ్మని పిలిచి కన్నీళ్ళతోనే కాలక్షేపం చేస్తున్నావు"

నా మాటల వల్ల మా ఇద్దరి మధ్యా వాతావరణంలో ఉల్లాసం చోటుచేసుకుంది.

మా ఉద్యోగాలు ఇద్దరివి విశాఖపట్నంలోనే కావడంతో ఇద్దరికి వీలుగా ఉండేట్టు, ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకున్నాం.

నాకోసం వాడు, వాడికోసం నేను అన్నట్టుగా సరదాగా సంతోషంగా కాలం గడుపుతున్నాం.

ఆరోజు సాయంకాలం పెందరాళే ఇంటికొచ్చాను. రఘు రావడానికి మరో గంట టైముంది. కాఫీ తాగుదామని అనుకున్నాను. 'నేనొచ్చేవరకు ఆగలేకపోయావా' అని అలుగుతాడు. కాలక్షేపం కోసం పుస్తకం చదువుతూ కూర్చున్నాను.

పుస్తకం చదువుతున్న నా మనసు రఘురాం కోసం ఎదురుచూస్తోంది.


అదే క్షణంలో 'వాడు ఎక్కడున్నా ఎవరితో మాట్లాడుతున్నా అనుక్షణం వాడి మనసులో మెది

లేది నేనే' అలా అనుకోగానే నాలో అనిర్వచనీయమైన సంతోషం. మరోక్షణంలో నాలో మరో ప్రశ్న. 'ఇలా కలకాలం ఉండగలమా. అలా ఉండటం ధర్మమా?' ఈ ప్రశ్న సామాన్యమైనది కాదు. 'మీరిద్దరూ కలిసి ఉంటున్నారు. మీరే నీవాళ్ళు, అతని వాళ్ళు, ఎవరూ అక్కర్లేదా?' మరో ప్రశ్న.

'జీవితంలో మార్పు అనివార్యం! ఈ మార్పు సంగతేమిటి?' అంతరాత్మ నిలదీస్తోంది.

చినుకువెంట చినుకులాగా ఒక ప్రశ్న వెంట మరో ప్రశ్న. అదేపనిగా ఆలోచిస్తున్నాను. రఘురాంకి కావలసిన వాడిని నేనొక్కడినేనని అనుకుంటున్నాడు.

ఇది కేవలం భ్రమ. వాస్తవం ఏమిటో వాడు తెలుసుకోవాలి. నా దగ్గరికి వచ్చి ఉంటున్నప్పటి నుంచీ, అమ్మా నాన్నల గురించి మాటమాత్రంగా కూడా చెప్పలేదు. ఎందుకు?




ప్రయోజకుడైన కొడుకుని చూసి మనస్ఫూర్తిగా సంతోషించేవాళ్ళు కని పెంచిన తల్లిదండ్రులన్న నిజాన్ని వాడెందుకు విస్మరించాడు.

రఘురాం చెప్పలేదు. మరి నేను? నేనైనా వాడిని అడిగి వుండొచ్చుగా! నన్ను నేనే నిందించుకుంటున్నాను. అడగాలి. వాడు రాగానే సమయం సందర్భం చూసి వాడి మనసు తెలుసుకోవాలి.

ఒక నిర్ణయానికొచ్చాను. రఘురాం ఎప్పుడొస్తాడా అని ఎదురుచూస్తున్నాను.

మరి కాసేపటికి రఘురాం వచ్చాడు. వాడివైపే చూస్తున్నాను. మొహంలో ఎప్పటిలా హుషారు లేదు. పైగా ప్రతిరోజు ఇంటికి రాగానే 'మిత్రమా' అంటూ సరదాగా నోటికొచ్చిన పాట పాడేవాడు.

ఈరోజు మాత్రం మాట్లాడకుండా షూస్ విప్పుకుని తిన్నగా బాత్‌రూమ్‌లోకి వెళ్ళి మొహం కడుక్కుని వచ్చి కుర్చీలో కూర్చుండిపోయాడు.

''ఆఫీసులో పనిచేసి బాగా అలసటగా కనపడుతున్నావు. ఇదిగో ముందు కాఫీ తాగు'' అంటూ నేను కూడా కాఫీ తెచ్చుకున్నాను.

కాఫీ తాగబోతూ మాట్లాడదామని రఘురాం వైపు చూశాను. కాఫీ గ్లాసు పక్కనే పెట్టేశాడు. కళ్ళు మూసుకుని కూర్చున్నాడు.

ఈమధ్యకాలంలో వాడినెప్పుడూ నేను ఇలా చూడలేదు.

''ఏమైందిరా రఘు! అదోలా ఉన్నావేం?'' నా మాటకు జవాబుగా వాడు నన్ను చూశాడే తప్ప మాట్లాడలేదు. ''ఏం జరిగిందిరా. నాతో చెప్పకూడని విషయమా?'' సూటిగా చూస్తూ అడిగాను.

నా మాటల్లో ఉన్న పదునుకు ఉలిక్కిపడ్డాడు.

''ఏదైతే జరగకూడదని అనుకుంటున్నానో అదే జరిగింది'' గొంతు పెగల్చుకుంటూ అన్నాడు.

''నువ్వు ఏది జరగకూడదనుకున్నావు? కాస్త అర్థమయ్యేలా చెప్పరా!'' వాడికి ఎదురుగా కూర్చుంటూ అడిగాను.

''నేను ఎక్కడుంటున్నది, ఎలా ఉంటున్నది మా అమ్మకి, నాన్నకి తెలియకూడదని కోరుకున్నాను. ఆఫీస్ దగ్గర బస్టాపులో మా పక్కింట్లో ఉంటున్నాయన ఎదురుపడ్డాడు. మొహం చాటేద్దామనుకుంటుండగానే ఆయనే పలకరించాడు.''

''ఒక్కమాట. నీ గురించి నీ తల్లిదండ్రులకు తెలియకూడదని ఎందుకనుకుంటున్నావు?'' సమాధానం ఏమి చెపుతాడోననుకుంటూ అడిగాను.

''నన్ను భరించలేని వాళ్ళకి, నన్ను కన్నకొడుకుగా చూడని వాళ్ళకి నా గురించి తెలియటమెందుకు?''

మాట్లాడకుండా రఘువైపే చూస్తుండిపోయాను.

''వంశీ అసలు జరిగిందేమిటంటే...''

''ఒద్దు'' అని వాడిని మాట్లాడవద్దని సైగ చేశాను.

నావైపు అయోమయంగా చూస్తూ కుర్చీలో కూలబడిపోయాడు. ''గ్రాడ్యుయేషన్ చదివావు. పోస్ట్ గ్రాడ్యుయేట్‌వయ్యావు. కాని నువ్వు సాధించిందేమీ లేదు. నిన్ను నువ్వు పోషించుకోవటానికి ఒక చిన్న ఉద్యోగం కూడా సంపాదించుకోలేకపోయావు''

ప్రతిరోజూ ఈ మాటలతోనే తెల్లవారటం.

''వంశీ! మాట్లాడకుండా నేను చెప్పేది విను'' అని మళ్ళీ చెప్పాను.

''పొద్దుటే స్నానం చేశాక కనిపించని దేవుడిని తలచుకుంటూ పేపరులో ఎంప్లాయిమెంట్ ప్రకటనలు మొత్తం చదవటం, అందులో ప్రకటించిన ఉద్యోగాలకు మనం అప్లయి చెయ్యటానికి అయ్యే ఖర్చులకు ఇంట్లో డబ్బులడుగుతాం. మొదట్లో ఇచ్చిన మన నాన్న డబ్బులివ్వకపోగా, ఎన్నాళ్ళిలా అడుక్కుంటావురా అని సూటిపోటి మాటలనడంతో సూర్యాస్తమయం కాకుండానే మనసులో చీకట్లు ముసురుకుంటాయి. రోజులు ఇలాగే గడుస్తుంటే నిరాశ ఒకవైపు, అవమానం ఒకవైపు మన జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తుంటాయి.''

చెప్పటం ఆపి రఘుని చూస్తూ కూర్చున్నాను. వాడి కళ్ళలో నీళ్ళు.

''అంతేరా రఘు, ఉద్యోగం లేని రోజుల్లో మన జీవితం క్షణం క్షణం కన్నీటితో తడిసిపోతూనే ఉంటుంది'' నా మాటలకి వాడు ఇక ఆపుకోలేక పైకి గట్టిగా ఏడ్చేస్తున్నాడు.

మనసు ప్రక్షాళన కావాలంటే తనివితీరా ఏడవాలి – అని నాలో నేనే అనుకుని నిశ్శబ్దంగా ఊరుకున్నాను.

''ఒరేయ్ వంశీ! నేను ఇప్పటికీ మరచిపోలేని అనుభవం ఒకటుంది. అది గుర్తుకొచ్చినప్పుడల్లా నేను బంధాలకు అతీతంగా ఉండాలనుకుంటాను. ఆరోజూ ఒక ఉద్యోగానికి ఇంటర్వ్యూకి వెళ్ళాను. ఆఫీసులో ఉన్నది ఒకటే ఉద్యోగం. ఇంటర్వ్యూకి వచ్చినవాళ్ళు అందరూ ఆ ఒక్క ఉద్యోగం దక్కించుకోవటానికి ఎవరికివాళ్ళు చేతనయినట్టుగా రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎటువంటి సహాయం లేకుండా ఒంటరిగా మిగిలిపోయిన వాడిని నేనే!'' ఆ క్షణంలో ఆరోజు వాడు పడిన బాధ మాటల్లో స్పష్టమవుతోంది.

''చీకటిపడ్డాక ఇంటికి చేరాను. జరిగిన సంగతి ఇంట్లో చెప్పలేదు. ఇంటర్వ్యూకి వెళ్ళే హడావుడిలో ఏమీ తినలేదు. బాగా నీరసించిపోయి, లేవలేని పరిస్థితి. భోజనాల టైంలో నన్నెవ్వరూ పిలవలేదు. ఆకలితో విలవిల్లాడుతున్నాను. మెల్లిగా వంటింట్లోకి వెళ్ళి తలుపులు దగ్గరికి వేశాను. అందరూ తినగా మిగిలిన అన్నం కంచంలో పెట్టుకుని, పచ్చడితో కలుపుకుని నోట్లో పెట్టుకున్నాను.

'గుడ్డి గుర్రానికి దాణా ఎందుకు అనుకునే నిన్ను అన్నానికి పిలవలేదురా' – ఉలిక్కిపడి చూశాను. గుమ్మం దగ్గర మా నాన్న.''

''ఒరేయ్ రఘు. నాకు తెలుసురా. ప్రతీ మనిషికి నిరుద్యోగిగా ఉన్నప్పుడు బ్రతుకు చేదుగానే

ఉంటుంది. అందుకే నువ్వు చెప్పకపోయినా నీ గతం నేనే చెప్పాను.''

సంపాదన లేని మనిషి ఎవరికీ ఏమీ కాడా? కన్న వాళ్ళకి కూడా వెగటవుతాడా? ఈ ప్రశ్న నాలోనే కాదు! ఈనాటి యువకులందరిలోనూ ఉంది.

మరి ఈ ప్రశ్నకు జవాబు? ఎవరివ్వాలి? ఎవరి దగ్గరుంది? కాసేపటిక్రితం రఘురాం జీవితానికి బంధాలు, బంధుత్వాలు ఉంటే బాగుంటుందనిపించింది. మరిప్పుడు సంపాదన లేనివాడు కన్న వాళ్ళకు, అయినవాళ్ళకు కూడా పరాయివాడని, ముందు వెనక ఎవ్వరూ లేని ఒంటరివాడని రఘు గురించి విన్నాక అర్థమయింది.

ఎన్నాళ్ళనుంచో ఈ అంతరంగాలు, అపార్థాలు ఎందుకిలాగే ఉంటున్నాయి. ఇలా ఉండిపోవడానికి ఎవరు కారకులు.

మనుషులు మారుతున్నారు. కాలానికి తగినట్టుగా జీవన విధానం, జీవించే విధానం మారుతున్నాయి. ఒకప్పుడు మనుషుల మధ్య అనుకూలత, ఒకరికి మరొకరు సాయపడాలనే అభిప్రాయం జీవన సూత్రంగా నిలిచేది. నేడు మనిషి పుట్టుకతోనే పోటీ మొదలవుతోంది. పుట్టగానే ధ్రువీకరించుకోవాలి. స్కూలులో చేరడానికి త్వరపడాలి. చదువుకున్నాక ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్. నేనంటే నేనని పెనుగులాట.

చదువు నెపంతో పిల్లలకు పుస్తకాల బరువు – తల్లిదండ్రులకు బాధ్యతల బరువు. ఎవరి మట్టుకు వాళ్ళు, ఒకరిని చూసి మరొకరు ప్రతి విషయంలో పోటీగా బ్రతుకుతున్నారు.

ఇది ఎన్నో వైరుధ్యాల సమాజం. తల్లిదండ్రుల కోసం పిల్లలు, పిల్లలకోసం తల్లిదండ్రులు అందరూ బ్రతుకు పందెంలో పరిగెడుతున్నవారే!

కళ్ళెదురుగా ఇన్ని మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిసి కూడా తల్లిదండ్రులకు ఉద్యోగం విషయంలో పిల్లల మీద విముఖత ఎందుకు? మనసులోని బాధని అర్థం చేసుకోలేరు. అలాగని దెప్పిపొడవకుండా ఉండలేరని కొడుకుల్లో నిరాశ ఎందుకు?

ఆలాగే ఆలోచిస్తూ మధ్యలో రఘుని పలకరించటానికి ప్రయత్నం చేశాను.

''జరిగిందేదో జరిగింది. మరి ఏం చెయ్యాలనుకుంటున్నావురా'' అని నేనడిగిన మాటకు రఘు ''నా కొడుక్కి ఉద్యోగం లేదు. అసలు వస్తుందో రాదో వాడికే తెలియదు అంటూ ఇంటికొచ్చిన ప్రతి వాళ్ళతోను చెప్పుకుంటూ లోకువ చేసుకున్నాడు మా నాన్న! విన్న బంధువులు, స్నేహితులు నా ఉనికినే కించపరిచారు. ఇలా జరగటానికి కారణం ఎవరు? నా కన్నతండ్రి అని చెప్పుకోవడానికే సిగ్గుగా వుంది. అందుకే ....'' అంటూ ఒక్కక్షణం ఆగాడు.

''ఆగావేరా చెప్పు'' అనగానే ''అందుకే వాళ్ళకి నా జాడ తెలియకూడదు. వాళ్ళ నీడ నా జీవితం మీద పడకూడదు. పడనివ్వను'' అని ఖచ్చితంగా చెప్పిన రఘుని చూశాను.

ఎవరైతే తనకి జన్మనిచ్చారో, ఎవరైతే తనకి రక్తం పంచి శరీరాన్నిచ్చారో, అటువంటి వాళ్ళనే ద్వేషిస్తున్న కొడుకు. రక్తసంబంధాన్నే వెక్కిరిస్తున్న క్షణం!

ప్రస్తుత పరిస్థితి చక్కబడాలంటే, మరి ఏ తరంలోను ఇటువంటి పరిస్థితి ఉండకూడదు. అది సాధ్యమా?

సాధ్యం చెయ్యాలి. సాధించాలి. నాలో పట్టుదల.

ఆదివారం ఉదయం ఎనిమిది గంటలు.

పేపరు చదువుతున్నాను. కానీ మనసులో ఆలోచన. రఘు విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాలి. ఈ ఆలోచన ఇవ్వాళ్టిది కాకపోయినా, ఈరోజు ఎలాగైనా సమస్యను పరిష్కరించాలి. మనసు పట్టుబడుతోంది.


ఇంటిముందు రిక్షా ఆగింది. విశ్వం మాస్టారు దిగుతున్నారు. అంతే. పరుగెట్టుకుని ఎదురువెళ్ళి ఆయన్ని లోపలికి తీసుకొచ్చాను. విశ్వం మాస్టారు అందరిలాంటివారు కాదు. నాకు ఫస్ట్‌ఫారం నుంచి స్కూలు ఫైనలు వరకు ఆయనే చదువు చెప్పారు. అందరూ చదువులు చెప్తారు. విశ్వం మాస్టారు పిల్లలందరికీ ఎలా చదువుకోవాలో నేర్పారు. మాస్టారున్న స్కూలులో చదివిన ప్రతి ఒక్కరికి మాస్టారి గురించి మరిచిపోలేని జ్ఞాపకం ఒకటుంటుంది.

పరీక్షలు దగ్గరికొస్తున్న ఒక నెల ముందే పాఠాలు చెప్పడం, నోట్సులన్నింటిని రాయించడం పూర్తిచేసేవారు.

ఒక వారం రోజులు ముందు ఆయన తన క్లాసులో చదువుకుంటున్న స్టూడెంట్స్‌ని చదివించటానికి తెల్లవారుజామున నాలుగు గంటలకే వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి మరీ నిద్ర లేపేవారు. మొదట్లో ఎంతో అవస్థగా ఉండేది. కాని అలవాటయిన కొన్నాళ్ళకి ఎవరిమటుకు వాళ్ళు తెల్లవారుజామున లేచి చదువుకుంటూ ఉంటే చూసిన విశ్వం మాస్టారు ఎంతో సంతోషించేవారు.

కాలేజీలో చదువుకుంటూ కూడా ప్రతి ఆదివారం రఘు విశ్వం మాస్టారింటికి తప్పకుండా వెళ్ళేవాడు. 'మనం కాలేజీ స్టూడెంట్స్ అయ్యుండి స్కూలు మాస్టారిని కలవటమేమిటిరా?' అని ఒక రోజు రఘుని అడిగాను. అప్పుడు మాస్టారి ప్రత్యేకతలు ఏమిటో రఘు చెప్పి, ఒకసారి మాస్టారికి నన్ను కూడా పరిచయం చేశాడు. చదువుకోవాలనుకున్న విద్యార్థికి స్కూలయినా, కాలేజీలోనయినా ఎలా ఉండాలో ఎన్నెన్నో ఉదాహరణలతో వివరంగా చెప్పారు మాస్టారు.

ఆరోజు ఆయన మాట్లాడిన తీరు చూశాక మాస్టారి దగ్గర చదువుకునే అదృష్టం నాకు లేనందుకు ఎంతో బాధపడ్డాను. ఆమాటే ఆయనతో అన్నాను.




'చూడు బాబూ. చదువుకి ప్రారంభం ఓనమాలు మాత్రమే. కాని జీవితానికి, జీవించటానికి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. అది కూడా చదువే! ఇందుకు అంతం లేదు' అని చెప్పిన విశ్వం మాస్టారి ముందు విద్యార్థిగా నిలబడ్డాను. అంతే కాదు అప్పటినుంచి, ఆదివారాలే కాకుండా వీలు దొరికినప్పుడల్లా మాస్టారింటికి నేనొక్కడిని కూడా వెళ్ళటం జరిగింది.

''బాబూ వంశీ. కొంచెం మంచినీళ్ళు కావాలయ్యా'' అన్న మాటలకు ఉలిక్కిపడి ''కూర్చోండి మాస్టారూ'' అని ఆయన చేతిలో బ్యాగ్ తీసుకుని లోపలికెళ్ళాను.

మంచినీళ్ళు ఇచ్చి ''మాస్టారూ మీరు వస్తున్నట్టుగా ఒక్కమాట చెపితే స్టేషన్‌కి వచ్చేవాడిని కదండీ'' అన్న నా మాటకు మాస్టారు ఆప్యాయంగా నన్ను చూశారు. ఆ క్షణంలో నా మనసులో చెప్పలేని సంతోషం.

''నాకు తెలుసు! కాని ఒక అతిముఖ్యమైన

పనుంది. అందుకని ఇలా హఠాత్తుగా బయలుదేరి వచ్చాను. అదిసరే రఘురాం ఉన్నాడా?'' లోపలికి చూస్తూ అడిగాడు.

మాస్టారి ప్రశ్నకి నాలో ఉలికిపాటు! అదే క్షణంలో ఆశ్చర్యం!

అనుకోని పరిస్థితి. ఏం చెప్పాలి, ఎలా చెప్పాలి?

''ఏమిటయ్యా వంశీ, రఘు గురించి అడుగుతుంటే మాట్లాడకుండా ఉండిపోయావు? నువ్వు, రఘు కలిసి వుంటున్నారని నాకెలా తెలిసిందని ఆలోచిస్తున్నావా?'' నా అయోమయానికి తోడుగా విశ్వం మాస్టారి మాటలు.

''మాస్టారూ....'' మాటలకోసం వెతుక్కుంటున్నాను.

''నమస్కారం మాస్టారూ... మీరు.. ఇక్కడ'' అడుగుతూ లోపలినుంచి రఘు వచ్చాడు.

''నీ గురించే వచ్చానురా రఘూ! నీ గురించి అన్ని విషయాలు తెలిశాయి. అంతే. నిన్ను, వంశీని చూడాలనిపించింది. వెంటనే వచ్చేశాను'' అని మాస్టారు మా ఇద్దరిని సూటిగా చూశాడు. ఆయన అలా చూస్తుంటే మా ఇద్దరిలోనూ ఏదో చెప్పలేని ఇబ్బంది.

సరిగ్గా అదే క్షణంలో రఘు నావైపు చూశాడు. అపుడు అర్థమైంది అసలు సంగతి. ఇటువంటిదేదో జరుగుతుందని ఆరోజునుంచి వాడు అనుకుంటూనే వున్నాడు. ఇదే భావం వాడి చూపుల్లో వ్యక్తమవుతోంది.

కాని ఆశ్చర్యం. విషయం తెలుసుకుని విశ్వం మాస్టారు రావడం. ఒకపక్క ఏమంటారోనని, మరోపక్క ఆయనతో ఎలా మాట్లాడాలోనని.

''ఒరేయ్ రఘు. నీలో ఉన్న చురుకుదనం, పట్టుదల నాకు పూర్తిగా తెలుసు. ఏదో ఒకరోజు నువ్వు ఇటువంటి దారిలోకి వస్తావని కూడా నేను ముందే ఊహించాను. మరొక ముఖ్యమైన విషయం - వంశీ నిన్ను ప్రోత్సహిస్తాడని తెలుసు. అక్కడ మీ నాన్న చెప్పినవన్నీ నిజమని....''

''మాస్టారూ ఒక్కమాట...'' రఘుకి నేను ఆశ్రయం ఇవ్వటం తప్పుగా అర్థం చేసుకోవద్దని నా అభిప్రాయం వ్యక్తం చేద్దామని ప్రయత్నం చేశాను.

కానీ మాస్టారు నన్ను మాట్లాడనివ్వలేదు. ''అవసరం లేదు. ప్రత్యేకంగా మీరిద్దరూ జరిగిన విషయం నాకు వివరించొద్దు'' విశ్వం మాస్టారు శాసిస్తున్నట్టుగా అనేటప్పటికి మాట్లాడకుండా ఉండిపోయాం.

''చూడండి మీతో ఒక విషయం చెప్పాలి. తప్పదు. ఎందుకంటే అందుకు సందర్భం ఇదే కనుక తప్పకుండా నేను చెప్పాలి'' అని మావైపే చూస్తున్నారు.

మాస్టారు చెప్పబోయే విషయం మాకు తెలుసు. అయినా మాలో ఎందుకో తెలియని ఆరాటం.

''తల్లిదండ్రులు తమ పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. ఇది సహజం. ఎందుకంటే కని పెంచి పెద్దచేసిన వాళ్ళ మనసు, తమ కోరికలు పిల్లల ద్వారానైనా నెరవేరాలని ఆరాటపడతారు.''

'కాని రఘు విషయంలో వాడి అమ్మానాన్నా అందుకు పూర్తి వ్యతిరేకంగా ప్రవర్తించారు' అని మాస్టారి మాటలు వింటూ నాలో నేనే అనుకున్నాను. ఒక్కసారి రఘువైపు చూశాను.

''మాస్టారూ, నా విషయంలో మా నాన్న...'' అంటున్న రఘుని మాస్టారు మధ్యలో ఆపి, ''నన్ను పూర్తిగా చెప్పనివ్వరా. చిన్న వయసులోనే పెద్ద ఉద్యోగంలో చేరావని, నీలాగే పెద్ద చదువులు చదివి వుంటే ఇవాళ తనొక గుమస్తాగా మిగిలిపోయేవాడిని కానని, తను చెయ్యలేని పనిని తన కొడుకు చేశాడని, ఈరోజు వాడ్ని చూస్తుంటే తన



''నన్ను పూర్తిగా చెప్పనివ్వరా. చిన్న వయసులోనే పెద్ద ఉద్యోగంలో చేరావని, నీలాగే పెద్ద చదువులు చదివి వుంటే ఇవాళ తనొక గుమస్తాగా మిగిలిపోయేవాడిని కానని, తను చెయ్యలేని పనిని తన కొడుకు చేశాడని, ఈరోజు వాడ్ని చూస్తుంటే తనకెంతో గర్వంగా వుందని చెప్పుకుంటున్నాడు మీ నాన్న.''

కెంతో గర్వంగా వుందని చెప్పుకుంటున్నాడు మీ నాన్న. అందుకే హఠాత్తుగా నేను మీ దగ్గరకు వచ్చాను.''

మాస్టారి మాటలకు చిన్నబోతున్నాయి మా ఆలోచనలు.

''ఒరేయ్ రఘు, నీ గురించి మీ నాన్నగారు ఏమనుకుంటున్నారో వివరంగా చెప్పాను. మరి మీ నాన్న గురించి నువ్వేమనుకుంటున్నావు?''

మాస్టారి మాటకు తల వంచుకుని నిలబడిపోయాడు రఘు. ఇంకా చెప్పాలంటే నేనూ అటువంటి పరిస్థితిలోనే ఉన్నాను.

మాస్టారు మావైపే చూస్తూ ఒక్కక్షణం మాట్లాడకుండా ఉండిపోయారు.

''ఒకపక్క ఉద్యోగంకోసం నువ్వెంతో ఆరాటపడుతున్న రోజుల్లో మీ నాన్న నిన్ను ఎన్నెన్నో మాటలంటూ నిన్ను అన్నం కూడా తిననివ్వలేదు. అవునా?''

అప్పుడు తలెత్తాడు రఘు. మాస్టారి మాటలకు తల ఊపాడు. ''మీ నాన్నని ఎప్పుడూ ఒక ఆలోచన భయపెడుతూండేది. అదేమిటంటే 'ఒరేయ్ అబ్బాయ్. నిన్ను ఉద్యోగస్తుడిగా చూడాలనుందిరా' అంటూ ఉండే మీ తాతయ్య, హఠాత్తుగా చనిపోయాడు. ఆయన పోయిన నెల తరువాతకే మీ నాన్నకి ఉద్యోగం వచ్చింది. 'నాన్నా నాకు ఉద్యోగం వచ్చింది' అని చెప్పే అవకాశం పోగొట్టుకున్నానని మీ నాన్న ఇప్పటికీ బాధపడుతూనే ఉంటాడు. తనలాగే నువ్వు కూడా అటువంటి దురదృష్టవంతుడివి కాకూడదనే ఉద్దేశంతో అనుక్షణం మాటలతో రెచ్చగొట్టాడు. కానీ ఈ విషయం నీకు తెలియకుండా ప్రవర్తించాడు.''

మాస్టారి వల్ల అసలు విషయం తెలుసుకున్న మేమిద్దరం ఒకర్నొకరం చూస్తూ ఉండిపోయాం! మా ఇద్దరి కళ్ళల్లోనూ నీళ్ళు!

''మనిషి ఎన్ని చదువులు చదివినా, మరెన్ని పరిశోధనలు చేసినా, తన తల్లిదండ్రుల మనసులను మాత్రం తెలుసుకోలేడు. ఒకవేళ తెలుసుకున్నా అర్థం చేసుకోలేడు.''

మాస్టారి మాటల్లో ఇంతవరకూ మాకు తెలియని కొత్త విషయాలు, ఈతరం వాళ్ళకి రాని ఆలోచనలు!

మా ముందున్నది మాస్టారు కాదు, జీవన వేదాన్ని, జీవిత సారాన్ని బోధిస్తున్న త్రిమూర్తి స్వరూపమైన గురువు. అదే క్షణంలో ఆయన్ని ప్రార్థిస్తున్నాయి మా హృదయాలు.

''చూడండి! ఒక ముఖ్యవిషయం!'' అన్న మాస్టారి వైపు కుతూహలంగా చూశాం!

''నువ్వు పెద్ద ఉద్యోగం చేస్తున్నావని తెలిసి మురిసిపోతున్న మీ అమ్మానాన్నలకు ఇప్పటికైనా కనబడతావా?''

కన్న తల్లిదండ్రులను అపార్థం చేసుకోవడం తప్పనే జీవిత పరమార్థం ధ్వనిస్తోంది మాస్టారి మాటల్లో.

ఏం చెపుతాడోనని రఘునే చూస్తున్నాను.

''వస్తాను మాస్టారు. తప్పకుండా వస్తాను'' మాటల్లో పశ్చాత్తాపంతో నిండిన మనసు. అంతేకాదు, వాడి మొహంలో వెలుగు! కొత్త వెలుగు!

హఠాత్తుగా నాలో ఒక స్పందన. నేను అనుకున్నది జరిగిందనే తృప్తి. విశ్వం మాస్టారు ముందు నడుస్తున్నారు. నావైపు కృతజ్ఞతతో చూస్తూ రఘు మాస్టారి అడుగుజాడల్లో అడుగులేస్తున్నాడు. వెలుగు దారిలో నడుస్తున్నాడు.

స్నేహితుడిగా ఇంతకన్నా నాకు ఏం కావాలి!

★